www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

బుధవారం 3, డిసెంబర్ 2025 | వెల: రూ.4/- | సంపుటి: 01 | సంచిక: 40 | పేజీలు: 04

Published From: Hyderabad | Editor: Mankali Tharun



# సర్‌పై చర్చకు రెడీ

## 8న వందేమాతరం, 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

- లోక్‌భ స్పీకర్ నేతృత్వంలో జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయం
- రెండో రోజూ కొనసాగిన విపక్షాల ఆందోళన
- 'సర్'కు వ్యతిరేకంగా ప్లకార్డులు, బ్యానర్లతో భారీ నినాదాలు
- ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు..
- ఇకపై సజావుగా సభలు జరుగుతానని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ నూస్)-డిసెంబరు 2:

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు అధికార, విపక్షాల మధ్య సయోధ్య కుదిరింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర చర్చకు కేంద్రం అంగీకరించడంతో ప్రతిష్టంభనకు తెరపడింది. అయితే.. ఎస్ఐఆర్‌పై ప్రత్యేకంగా కాకుండా మొత్తంగా ఎన్నికల సంస్కరణలపై చర్చిస్తామని కేంద్రం స్పష్టతనిచ్చింది. ఎస్ఐఆర్‌పై అత్యవసరంగా చర్చించాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో..ఈ సెషన్ తొలిరోజులాగానే మంగళవారం సైతం ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ఈ క్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా నేతృత్వంలో బిజినెస్ అడ్వయిజరీ కమిటీ(బీఏసీ) సమావేశం జరిగింది. భేటీ ముగిసిన అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు. ఎన్నికల సంస్కరణలపై డిసెంబరు 9న చర్చించనున్నట్టు ఆయన ఆ పోస్టులో తెలిపారు. ''డిసెంబర్ 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవంపై.. డిసెంబర్ 9వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చించాలని నిర్ణయించాం'' అని వివరించారు. ఎన్నికల సంస్కరణలపై అవసరమైతే రెండో రోజూ చర్చించేందుకు అధికారపక్షం అంగీకరించిందని కాంగ్రెస్ చీఫ్ విప్ కె.సురేష్ మీడియాకు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండోరోజూ వాయిదాల పర్వం కొనసాగింది. ఎస్ఐఆర్ అంశం ఉభయసభలనూ కుదిపేసింది. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుబడుతూ మంగళవారం సైతం విపక్షాలు మిగతా 2లో..




# మంచోళ్లను ఎన్నుకుంటేనే గ్రామాల అభివృద్ధి

- బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు
- కేసీఆర్ ఇంట్లో మాత్రం కనకవర్షం
- ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది
- తెంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే
- తెంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో దేశం గర్వించేలా మన్మోహన్ సింగ్ ఎర్త్‌సైన్సెస్ వర్సిటీ
- నెహ్రూ స్ఫూర్తితో యూనివర్సిటీల స్థాపన
- కొత్తగూడెంలో ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఖమ్మం/కొత్తగూడెం ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబరు 2:

గ్రామ సర్పంచ్‌లుగా మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. హాఫ్‌కు, ఫుల్‌కు ఆశపడి ఓటు వేస్తే గ్రామాలు దెబ్బతింటాయన్నారు. అందుకే రాజకీయ కక్షలు మాని.. మంత్రులతో కలిసి పనిచేసే వారిని, అభివృద్ధి చేసేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరుతో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని సీఎం రేవంత్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీలే తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలుపుతున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి పునాదులుగా నిలిచిన పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతంలోనే.. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. దీనిని దేశం గర్వించేలా, ప్రపంచ దేశాల్లో గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం భూములు కోల్పోయిన వారికి కాకుండా.. ఇతర ప్రాంతాల వారికి నాడు ఉద్యోగాలిస్తే తెలంగాణ ఉద్యమానికి పాల్వంచ ప్రాంతంలోనే పునాదులు పడ్డాయని తెలిపారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి ఇక్కడే పునాదిరాయి పడిందని గుర్తు చేశారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌లకు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రాధాన్యమిచ్చి భారతావనిని ప్రపంచ చిత్రపటంలో నిలబెట్టారని, దేశంలో ఆకలి కేకలను తీర్చేందుకు కృషి చేశారని సీఎం రేవంత్ అన్నారు. నేడు దేశంలో అత్యధిక ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసి ప్రతి వ్యక్తికీ అన్నం పెడుతున్న ఘనత తెలంగాణకే దక్కిందని తెలిపారు. భాక్రానంగల్ నుంచి నాగార్జున సాగర్ వరకు, మిగతా 2లో..




# ప్రతిపక్ష నేతగా రాహుల్ ఫెయిల్..

- ప్రధాని మోదీకి అతిపెద్ద బలం కాంగ్రెస్ అగ్రనేతే!
- రాహుల్ నాయకత్వం.. ప్రతిపక్షం మెడకో గుదిబండ
- ఆయనకు దేశ భవిష్యత్తుపై ఎలాంటి విజన్ లేదు
- అంటకాగే పార్టీల్లో బీజేపీకి నెపోటిజం కనపడదు
- బీజేపీకి ప్రాంతీయ పార్టీలే అసలైన ప్రత్యామ్నాయం
- కాంగ్రెస్ నుంచి తెలంగాణ ప్రజల్ని కాపాడుకోవాలె
- చెన్నై ఇగ్నిషన్-2025 సదస్సులో కేటీఆర్

చెన్నై/హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 2:

జాతీయస్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని, బీజేపీకి ప్రత్యా మ్నాయంగా ఎజెండా, మాడల్‌ను దేశానికి అందించడంలో ఆ పార్టీ ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ విమర్శించారు. ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ అతిపెద్ద బలంగా మారారని ఎద్దేవా చేశారు. నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత దేశంలో కాంగ్రెస్ సాధించిందేమీ లేదని, మరోవైపు రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్తుపై దీర్ఘకాల విజన్ లేదని ధ్వజమెత్తారు. చెన్నయ్‌లోని ఐటీసీ గ్రాండ్ చోళాలో శివ్ నాడార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రతిష్ఠాత్మక 'ఇగ్నిషన్-2025' సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్టు శోమా దరి ఆధ్వర్యంలో 'రీబూటింగ్ ది రిపబ్లిక్' అంశంపై జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ తన అభిప్రాయాలను, దేశాభివృద్ధిలో రాజకీయాలు, టెక్నాలజీ పాత్ర, ఇన్నోవేషన్ హబ్‌ల ఆవశ్యకత, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిపై తన ఆలోచనలను పంచుకున్నా రు. ఈ వేదిక ద్వారా జాతీయ రాజకీయాలకు సంబంధించిన పలు అంశాలు ప్రస్తావించారు. రాహుల్ ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు లక్ష కోట్ల వ్యయం లేని కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మాట్లాడటం ఆయన అజ్ఞానానికి నిదర్శమని మిగతా 2లో..



# కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్ర
- రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్


హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 2:

కాంగ్రెస్ అగ్రనేత సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేదిలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేత, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలన అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరిపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ సు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ మిగతా 2లో..

## గ్లోబల్ సమ్మిట్‌కు ముమ్మర ఏరాట్లు

- 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న సమ్మిట్‌కు 3వేల మంది ప్రతినిధులు
- అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానాలు
- మంత్రులు అందకీ ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానాల బాధ్యతలు అప్పగింత

2




# 4,332 స్థానాలు.. 17వేలకు పైగా నామినేషన్లు

- ముగిసిన రెండో విడత నామినేషన్ల స్వీకరణ
- నేటి నుంచి మూడో విడత ఎన్నికలకు నామినేషన్లు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 2:

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండో విడతలో ఎన్నికలు జరిగే స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో మిగతా 2లో..

# పెట్టుబడులు, పరిశ్రమలకు నిలయంగా రాష్ట్రం

- భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయడమే లక్ష్యం
- తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా గ్లోబల్ సమ్మిట్
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్/మహేశ్వరం, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబరు 2:



దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం భారీ పరిశ్రమలకు నిలయంగా మారనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, సమ్మిట్ వేదికగా రాష్ట్రంలో అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు పెట్టుబడుల వర్షం కురుస్తుందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025 పనులను మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పరిశీలించారు. మహేశ్వరం మండలం కేసీ తండా సమీపంలోని ఎలక్ట్రానిక్ సిటీలో డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న డ్రోన్ల తయారీ కేంద్రానికి భూమిపూజ అంతకుముందు కందుకూరులో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష మిగతా 2లో..

# పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలి

- లేదంటే తెలంగాణలో సినిమాలు ఆడవు
- తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 2:



తెలంగాణ ప్రజలకు పవన్‌కల్యాణ్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో ఇక్కడ నీ సినిమాలు నడవవు అని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై గాంధీభవన్‌లో మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తాము 60 ఏళ్ల పాటు బాధలు పడ్డామని, ఫ్లోరైడ్ నీళ్లు తాగి బతికామని, వాళ్లు తెలంగాణ నిధులు, నీళ్లు, ఉద్యోగాలనూ తీసుకెళ్లారన్నారు. హైదరాబాద్ ఆదాయంతో విజయవాడ, వైజాగ్ సహా సీమాంధ్రలోని మిగిలిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటై దాదాపు 13 ఏళ్లయిన తర్వాతా పవన్ కల్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు మిగతా 2లో..

# గ్లోబల్ సమ్మిట్‌కు ముమ్మర ఏరాట్లు

హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 2:

తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. అలాగే అన్ని రాష్ట్రాల సీఎంలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించే బాధ్యతలను మంత్రులకు అప్పగించారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది. ఇంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కార్యక్రమానికి వీలైనంత మంది ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరైతే బాగుంటుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రాల వారీగా ఆ బాధ్యతలను మంత్రులకు అప్పగించారు.

జమ్మూ కశ్మీర్, గుజరాత్ – ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంజాబ్, హర్యానా – దామోదర్ రాజనర్సింహ, ఆంధ్రప్రదేశ్ – కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కర్ణాటక, తమిళనాడు – దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తరప్రదేశ్ – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజస్థాన్ – పొన్నం ప్రభాకర్, ఛత్తీస్‌గడ్– కొండ సురేఖ, వెస్ట్ బెంగాల్ – సీతక్క, మధ్యప్రదేశ్ – తుమ్మల నాగేశ్వరరావు, అసోం – జూపల్లి కృష్ణా రావు, బీహార్ – వివేక్ వెంకటస్వామి, ఒడిశా – వాకిటి శ్రీహరి, హిమాచల్ ప్రదేశ్– అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మొహమ్మద్ అజారుద్దీన్ – మహారాష్ట్ర, ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులు, గవర్నర్లను ఆహ్వానించే బాధ్యత ఎంపీలకు అప్పగించారు.

# పెట్టుబడులు, పరిశ్రమలకు నిలయంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ఈ నెల 9న తమ ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన ప్రగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తారని తెలిపారు. ఈ ప్రాంతం పరిశ్రమలకు అనుకూలమైనదని, ఆ మేరకే ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఇక హైదరాబాద్, వరంగల్‌లో ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముందుగా వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కాగా, 16 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో దేశంలో ఎక్కడా లేని డ్రోన్ల తయారీ కేంద్రం మహేశ్వరంలో ఏర్పాటు కావడం అభినందనీయమని మంత్రి అన్నారు. భారత సాయుధ బలగాల అవసరాలకు తగ్గట్టుగా భారత్‌లో పెద్ద ఎత్తున వీ బ్యాట్‌లను ఉత్పత్తి చేసేందుకు సంస్థ ముందుకు రావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ ప్రతినిధులు సర్జన్ షా, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం అవసరమా అని నిలదీశారు. ఆయన ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి ఉంటారని, కానీ ఇలాంటి వ్యాఖ్యలు సరికావని అన్నారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి మంచి వ్యక్తి అని, ఆయన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు ఎన్నడూ చేయలేదని కితాబునిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని, తాము ఆ అప్పులు కడుతూ ఇప్పుడే రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. ఇలాంటి సమయంలో తెలంగాణ సమాజాన్ని పవన్ కళ్యాణ్ తక్కువ చేసి మాట్లాడటం మంచిదికాదన్నారు. తెలంగాణలోని వనరులను వాడుకుని ఈ స్థాయికి ఎదిగిన పవన్ కల్యాణ్.. తన తలతిక్క మాటలను మానుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రెండు ప్రాంతాల మధ్య విద్వేషం పెంచే మాటలు సరికాదని పేర్కొన్నారు. తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో తెలంగాణలో ఆయన ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. స్క్రిప్టు చదివి వెళ్లడానికి ఇది రెండున్నర గంటల సినిమా కాదని, ఒక చోటకి వెళ్లినప్పుడు అక్కడి సమస్యలపైన మాట్లాడాలని పవన్ కల్యాణ్‌కు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. డిప్యూటీ సీఎం అన్న సంగతి మరిచిపోయి ఆయన మాట్లాడుతున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత కోనసీమకు దిష్టి తగిలినట్లుందని ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# ‘సర్’పై చర్చకు రెడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళనను కొనసాగించాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా.. జార్జియన్ పార్లమెంట్ అధ్యక్షులు షల్వా పాపువాష్విలీ నేతృత్వంలోని జార్జియా పార్లమెంట్ బృందానికి స్వాగతం తెలిపారు. ఇంతలోనే.. ఎస్‌ఐఆర్‌పై ప్రతిపక్షం పట్టుబట్టడంతో కేవలం 16 నిమిషాల్లోనే సభను మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభం కాగానే.. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ సహా ఇతర విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఎస్‌ఐఆర్‌పై చర్చించాల్సిందేనని డిమాండ్ చేశారు. విపక్షాలు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. రాజ్యసభలోనూ ఎస్‌ఐఆర్‌పై చర్చించాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టాయి. తొలుత రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ జార్జియా బృందానికి స్వాగతం పలికారు. అనంతరం జీరో అవర్‌ను ప్రారంభించారు. వెంటనే ప్రతిపక్ష ఎంపీలు ఎస్‌ఐఆర్ సహా ఇతర అంశాలపై చర్చకు పట్టుబట్టారు. వెల్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. విపక్షాల నినాదాలతో సభను వాయిదా వేశారు. ఎస్‌ఐఆర్‌పై చర్చించాలనే డిమాండ్‌తో మంగళవారం సైతం విపక్షాలు ఆందోళనను కొనసాగించాయి. ఉదయం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు మకర ద్వారం ముందు నిరసన తెలిపాయి. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ, లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతోపాటు ప్రియాంక గాంధీ, కనిమొళి, టీఆర్ బాలు, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు సహా ఇతర సభ్యులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు, నినాదాలు చేశారు.

# మంచోళ్లను ఎన్నుకుంటేనే గ్రామాల అభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి)

శ్రీశైలం నుంచి శ్రీరాంసాగర్ వరకు ప్రాజెక్టులన్నీ నాటి ప్రధాని నెహ్రూ హయాంలో ప్రారంభమైనవే నన్నారు. ఆనాడే అత్యధిక యూనివర్సిటీలను నెహ్రూ ప్రారంభించారని, తమ ప్రభుత్వం అదే స్ఫూర్తితో ముందుకెళుతోందని చెప్పారు. ప్రపంచంలోని ఖనిజ సంపదపై పరిశోధనలు జరగాలని, సింగరేణి లాంటి సంస్థలను పెంపొందించుకునేందుకు కొత్తగూడెంలో ఈ యూనివర్సిటీ స్థాపించామని అన్నారు. కృష్ణా, గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి ఇక్కడ పంటలు పండించి సిరులు కురిపించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే ఈ ప్రాంత ప్రాజెక్టులన్నీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి, అవినీతికి గురయ్యాయని ఆరోపించారు. కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసిందే తప్ప.. ఖమ్మం జిల్లాకు నీళ్లు పారలేదని అన్నారు. పాలనకు ఆయువుపట్టు అయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల వద్దనే ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ఆ ముగ్గురు అనుకుంటే ప్రభుత్వంలో జరగనిదేమీ ఉండదన్నారు. ప్రజలు పదేళ్లు తమకు అండగా ఉంటే... రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు రఘురాంరెడ్డి, బలరాం నాయక్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అయితే హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం పీసీసీ సమావేశం జరగడంతో.. కొత్తగూడేనికి సీఎం రాక ఆలస్యమైంది. దీంతో యూనివర్సిటీ ప్రారంభోత్సవం, బహిరంగ సభా కార్యక్రమాలను చకచకా కానిచ్చేశారు. సాయంత్రం 4.50 గంటలకు సీఎం కొత్తగూడెం చేరుకోగా.. తిరిగి 5.46 గంటలకే వెళ్లిపోయారు. కేవలం 12 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు.

# కేసులకు భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ల్యఃపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చవిడిగా సుతెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ వికాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలః5 మద్దతుగా నిలః8డే తీర్మానం చేసుకోవాలః93 పిపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించా ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధుటాయిస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు డా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పుచెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టుతెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెంగాణను సంక్షేమం దిశగా తీసుళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న ల్యఃమన్నారు. అందరి కృషితో తెంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళకోటీశ్వరుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళకు చీరఅందించడమే తమ క్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళందరికీ చీరలు అందించాని డీసీసీకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాగురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుళ్తు న్నాం. కొత్త సర్పంచుఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవురావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాప్రజల్లోకి తీసుళ్లాని సూచించారు. రేషన్ కార్డు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సువంటి సంక్షేమ పథకాపై చర్చ పెట్టాని అన్నారు. సీఆర్ ప్రభుత్వంపై విమర్శచేస్తూ.. సీఆర్ ఇచ్చిన చీరపనికిరావని ప్రజనిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ డా చీర దక్కకుండా ఉండదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరు లోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీ బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలు పట్టణం వెపకు మార్చాని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని ళ్లడించారు. మరోవైపు రాష్ట్రానికి బుల్లెట్ న్ ఎందుకు ఇవ్వడం లేదని మోదీని ప్రశ్నిస్తానని, ఇస్తే.. ప్రజకి మంచిది, ఇవ్వకపోతే తెంగాణ ప్రజ రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కాళ్లకు క్టటెపెట్టడం సహజం. కానీ అక్కడే ఆగిపోవద్దు, ముందుకు సాగాని కార్యకర్తకు హితబోధ చేశారు.తాను సీఎం అయ్యేముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకంగా ఉండాని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవుపొందడం నిజమైన కష్టమే. ఆ విమీకు తె. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బదుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుపాల్గొన్నారు.




# 4,332 స్థానాలు.. 17వేలకు పైగా నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయింది. రెండో విడతలో ఈ నెల 14న పోలింగ్ జరగనున్న 4,332 సర్పంచ్ స్థానాలకు 17వేలకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. తొలి రోజు 2,975మంది, రెండో రోజు 9,503, మూడో రోజు 5వేల పైచిలుకు మంది నామినేషన్లు సమర్పించారు. అలాగే, 38,342 వార్డు సభ్యుల స్థానాలకు మొదటి రోజు 3,608 మంది, రెండో రోజు 26, 438మంది నామినేషన్లు వేశారు. చివరి రోజు కు సంబంధించిన సమాచారం తెలియాల్సి ఉంది. మరోపక్క, ఏకగ్రీవాలు కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధికో, ఆలయాల నిర్మాణానికో నిధులు ఇస్తామన్న వారికి సర్పంచ్ పదవులు సొంతమవుతున్నాయి. నల్లగొండ జిల్లాల్లో రెండు పంచాయతీలు, సంగారెడ్డి జిల్లాలో ఐదు పంచాయతీలు మంగళవారం ఏకగ్రీవం అయ్యాయి. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని బుడ్డరెడ్డిగూడెం సర్పంచ్‌గా సింగం బాలకృష్ణను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుడ్డరెడ్డిగూడెం, బోడపాడు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.25.20లక్షలు ఖర్చు చేస్తానని బాలకృష్ణ హామీ ఇవ్వడమే ఇందుకు కారణం. అలాగే, గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.10లక్షలు ఖర్చు చేస్తానని ముందుకు రావడంతో వాడపల్లి వెంకన్న అనే వ్యక్తిని యలమోనిగూడెం సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుసునూరు, కౌడిపల్లి మండలం కుషాన్‌గడ్డ తండా, ధర్మసాగర్ గేట్ తండా, పీర్ల తండా, సిర్గాపూర్ మండల పరిధి సర్పంచ్ తండా పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. కుసునూరు సర్పంచ్‌గా రాజశేఖర్ గౌడ్, ఉప సర్పంచ్‌గా జయపాల్ రెడ్డిని గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ భవనం కోసం ఐదు గుంటల భూమి ఇస్తానని హామీ ఇవ్వడంతో కుషాన్‌గడ్డ తండా సర్పంచ్ పదవి రాజుకు దక్కింది. ధర్మసాగర్ గేట్ తండాలో రూ. 7 లక్షలు, పీర్ల తండాలో రూ. 10 లక్షలు గ్రామాభివృద్ధికి ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారికి మద్దతు ఇచ్చారు.

## నేటినుంచి మూడోవిడత నామినేషన్లు

మూడోవిడత ఎన్నికల్లో భాగంగా 4,159 సర్పంచ్, 36,452 వార్డుసభ్యుల స్థానాలకు ఈనెల 17న, పోలింగ్ .జరగనుంది. ఇందుకు గాను నేటి (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈనెల 5 నామినేషన్ల దాఖలుకు చివరి తేది. కాగా వాటి పరిశీలన 6న, అభ్యంతరాల స్వీకరణ/పరిష్కారం 7, 8తేదీల్లో చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యాక 9న పోటీలోఉన్న అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. ఇక, ఈనెల 11న పోలింగ్ జరగనున్న తొలివిడత ఎన్నికలకోసం నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కాగానే.. పోటీలోఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల విభాగాలు బుధవారం ప్రకటించనున్నాయి.

# ప్రతిపక్ష నేతగా రాహుల్ ఫెయిల్..

(మొదటి పేజీ తరువాయి)



మండిపడ్డారు. దక్షిణాన బీజేపీకి భవిష్యత్తు ఉన్నదని అనుకోవడం లేదని, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీని ప్రజలు తిరసరించి గుణపాఠం చెప్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీజేపీ ఘోరంగా విఫలమైందని, బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దేశ ద్రోహులుగా ముద్రవేసి వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పదేండ్లలో బీజేపీ విభజన రాజకీయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లిందని, వాటిని ఎండగట్టడంలో ప్రతిపక్షాలుగా విఫలమయ్యామని చెప్పారు. ‘2014 ఎన్నికల్లో మేము 119 స్థానాలకు 63 స్థానాలు సాధించాం. 2018లో 88 స్థానా లు, 2023లో 39 స్థానాలు సాధించాం. కాం గ్రెస్‌కు, మాకు కేవలం 1.8 ఓట్ల శాతం మాత్ర మే తేడా. మోదీ 2014లో 278 స్థానాలు, 2019లో 303 స్థానాలు గెలిచారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చింది. ఆ హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు పట్టంకట్టారు. అయినా మేము ఎక్కడ తప్పులు జరిగాయో సమీక్షించుకొని వాటిని సవరించుకునే ప్రయత్నం చేస్తున్నం. మేము మంచి పాలన అందించినా మా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు జనంతో యాక్సెస్ లేకుండా పోయిందనే భావన బలంగా ఉన్న ది. యాంటీ ఇన్‌కంబెన్సీ అనేది కూడా నిజం. 15–20 మంది అభ్యర్థులను మార్చి ఉంటే ఫ లితం వేరేలా ఉండేది. ప్రజలు కూడా మార్పు కోరుకున్నారు’ అని కేటీఆర్ వివరించారు.

## తెలంగాణను అగ్రస్థానంలో నిలిపినం

‘తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక రాష్ట్రాన్ని అద్భుత ప్రగతివైపు తీసుకెళ్లేందుకు మాకు అనేక అవకాశాలు దొరికాయి. నిబద్ధతతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లినం. అందుకే స్థూల దేశీయ ఉత్పత్తి నుంచి మొద లు తలసరి ఆదాయం వరకు అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపినం. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ లాంటి రాష్ట్రాలను తలదన్ని అగ్రస్థానాన్ని సాధించాం. బెంగళూరు వంటి ఐటీ దిగ్గజ నగరాలకు పోటీగా అనేక రంగాల్లో ఆయా నగరాలను దాటుకుని ముందుకు పోయాం. విజయవంతమైన స్టార్టప్ రాష్ట్రంగా తీర్చిదిద్దినం. 2014 లో మేం అధికారం చేపట్టినప్పుడు రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1.14 లక్షలు ఉంటే, 2023లో దిగిపోయేనాటికి రూ. 3.87 లక్షలకు చేర్చి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినం. 2014లో జీఎస్‌డీపీ రూ.4.5 లక్షల కోట్లు కాగా, 2023లో రూ.15 లక్షల కోట్లకు చేరింది. ‘వారసత్వం కేవలం రాజకీయాల్లోకి రావడానికి మాత్రమే ఉపయోగప డుతుంది. వ్యా పారాలు, కంపెనీల్లో వారసత్వం ద్వారా విజ యం సాధించవచ్చు. కానీ రాజకీయాల్లో అది సాధ్యం కాదు. ప్రజల ఆమోదం, ఆశీర్వాదం ఉంటేనే రాజకీయాల్లో కొనసాగుతారు’ అని కేటీఆర్ స్పష్టంచేశారు. వారసత్వ రాజకీయాల గురించి పదేపదే మాట్లాడే బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం కుటుంబ పార్టీలైన శివసేన నుంచి మొదలు టీడీపీ, జేడీయూ వరకు అన్ని రకాల పార్టీలతో రాజకీయ పొత్తులు పెట్టుకుంటున్నదని గుర్తుచేశారు. నేను ఐదుసార్లు ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా ఎన్నికైన. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ తదితర గొప్ప నేతలను కూడా ప్రజలు ఓడించారు. కుటుంబాలు, వారసత్వాలు, పోరాటాలు అంతటా ఉంటాయి’ అని చెప్పారు. ఏఐ వంటి అధునాతన ‘టెక్నాలజీలని అం దుకునేందుకు తెలంగాణలో మేం అధికారం లో ఉన్నప్పుడు ఇన్నోవేషన్ రంగానికి ప్రాధాన్యత ఇచ్చినం. అందుకే టీ–వర్క్స్ వంటి అనే క కొత్త సంస్థలు ఏర్పాటు చేసినం. ఏఐ ప్రభావం ఉద్యోగాలపై స్వల్పకాలమే ఉంటుం ది. రానున్న కాలంలో ఏఐ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తయి. ఏఐతో పాటు ఫిన్ టెక్, హెల్త్ టెక్, ఫార్మా వంటి రంగాలను సమ్మిళితం చేసి ముందుకెళ్తే అనేక కొత్త ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఏర్పడుతయి. పరిశ్రమలకు ఉపయోగపడేలా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను కాలేజీల్లో తయారు చేసుకోవడం, ఆ దిశగా కరిక్యులమ్, శిక్షణ వంటి అంశాలను ఎప్పటికప్పుడు మార్చుకోవడమే అతిపెద్ద సవాల్. చైనా, భారత్ 40 ఏండ్ల కింద ఒకే ఆర్థిక సా మాజిక స్థితిగతుల్లో ఉండేవి. కానీ, చైనా ఆర్థిక అంశాలను తన ప్రాధాన్యతగా తీసుకుం టే భారతదేశం మాత్రం ఎకనామిక్స్‌ను పకనపెట్టి పాలిటిక్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఈరోజు బాగా వెనుకబడింది. కేవలం ‘మేక్ ఇన్ ఇండియా’, ‘డబుల్ ఇంజిన్’ వంటి నినాదాలతో ఏదీ సాధ్యం కాదు. ఆచరణలో కూడా నిబద్ధత చూపించాలి’ అని సూచించారు. మనది ఎంతో గొప్పదేశం. వృత్తి నిపుణులకు కొదువలేదు. కానీ, మనం ఎంతవరకు వారిని ఉపయోగించుకుంటున్నం? తెలంగాణ విషయానికొస్తే 2014లో ఐటీ రంగంలో 3.23 లక్షల మంది ఉద్యోగులు ఉండేవారు. మేము అధికారంలోకి వచ్చాక టీ–హబ్, టీ–వర్క్స్ వంటి సరికొత్త విధానాలను ప్రవేశపెట్టి దాదాపు మిలియన్ మందికి ఉద్యోగావకాశాలు కల్పించినం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నయి. చదువు పూర్తిచేసుకొని వచ్చేవారిలో కేవలం 30% మందికే ఉద్యోగాలు లభిస్తున్నయి. మేము అధికారంలోకి వస్తే ఉద్యోగావకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటం’

# దేశంలో 811 మందికి ఒక వైద్యుడు

## రాజ్యసభకు తెలిపిన నడ్డా

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 2:

దేశంలో వైద్యు–జనాభానిష్పత్తి 1:811 అని ంద్రం పార్లమెంటుకు మంగళవారం తెలిపింది. సభ్యఅడిగిన ప్రశ్నకు ంద్ర ఆరోగ్యమంత్రి రాజ్యసభలో సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. అల్లోపతి మరియు ఆయుష్ ( ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం,యునాని, సిద్ధ మరియు హోమియోపతి)ల్లో 80శాతం నమోదిత వైద్యుఅందుబాటులో ఉన్నారని ఊహిస్తే, దేశంలో వైద్యు–జనాభా నిష్పత్తి 1:811గా అంచనా వేయబడిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో 13,88,185 మంది నమోదిత అల్లోపతి వైద్యుఉన్నారని, ఆయుష్ వైద్య విధానంలో 7,51,768మంది రిజిస్టర్డ్ ప్రాక్టిషనర్లు ఉన్నారని ంద్ర ఆరోగ్యమంత్రి జె.పి.నడ్డా తెలిపారు.దేశంలో మెడికల్ కాలేజీ, అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పిజి వైద్య సీట్లు గణనీయంగా పెరిగాయని అన్నారు. 2014 నుండి మెడికల్ కాలేజీ సంఖ్య 387 నుండి 818కి, యుజి సీట్లు 51,348 నుండి 1,28,875కి, పిజిసీట్లు 31,185 నుండి 82,059కి పెరిగాయని అన్నారు.

# ఐఎఎస్ అధికారి కూతురు బలవన్మరణం

## ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నవేధింపులః5 బలి

గుంటూరు, న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 2:

పెళ్లైన కొద్ది నెల ఓ ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్య చేసుకుంది. పోలీసుతెలిపిన వివరా మేరకు.. గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్న సీనియర్ ఐఏఎస్ చిన్నరాముడు కుమార్తె మాధురి సాహితీబాయి(27) ఆదివారం రాత్రి తన గదిలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుంది. నంద్యా జిల్లా బేతంచర్ల మండం బుగ్గనపల్లి తండాకు చెందిన రాజేష్‌నాయుడిని 2025 మార్చిలో ఆమె ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. వివాహమైన మూడో నె నుంచి భర్త తనను వేధిస్తున్నాడంటూ తల్లిదండ్రులః5 ఆమె తెలియజేయగా, కుమార్తెను అక్కడి పోలీసు సహకారంతో రెండు నెల కిందట తాడేపల్లిలోని నివాసానికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఆమె పుట్టింటిలోనే ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆదివారం బ్మరణానికి పాలఃవడింది. ఘటనా స్థలానికి పోలీసుచేరుకుని మృతదేహాన్ని మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. తల్లి లఃబాయి ఫిర్యాదు మేరకు సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నరాముడు మీడియాతో మాట్లాడుతూ.. ‘ఉద్యోగం ఉందని మోసం చేసి మా కుమార్తెను రాజేష్‌నాయుడు మహానందిలో రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నాడు. పెద్ద సమక్షంలో మళ్లీ పెళ్లి చేస్తామని చెప్పి అతడితో మా కుమార్తెను పంపాం. ఈ క్రమంలో ఆమెను అదనపు కట్నం తెమ్మంటూ రాజేష్ వేధింపులః5 గురి చేశాడు. నీకు తానే దిక్కు, చంపేస్తానని బెదిరించేవాడు. కనీసం మాకు ఫోన్ చేయ్యా భర్త

# మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

## తీవ్ర గాయాలు.. నీలోఫర్‌కు తరలింపు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 2:

హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలఃలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాడిపై వీధి కుక్కదాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కఎగబడటంతో బాడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకా దాడిలో అతని చెవి ఊడిపోవడంతోపాటు త, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతుగత మూడేండ్లుగా శివగంగ కాలఃలో కిరాయికి ఉంటున్నారు. వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కదాడి చేశాయి. గమనించిన స్థానికువాటిని తరిమేసి బాడిని రక్షించారు. అనంతరం అతడిని నలః2కుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట చిన్నారులః99 వీధి కుక్కదాడి చేస్తున్నాయని, జీహెచ్ఎంసీ అధికారుఇప్పటికైనా స్పందించి చర్యతీసుకోవాలన్నారు.

# హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ పోరుబాట

### ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన

### నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి. డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు.

క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు.

క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

### లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

### సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**



ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం

### కలుషితాహారం తిని విద్యార్థులకు అస్వస్థత

**జోగులాంబ గద్వాల,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

# హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి

### కీలు బొమ్మల్లా రామచందర్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి

### టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి


**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్)**

హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి నడుస్తోందని, తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసినట్టయింది. హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగా కవిత కూడా హరీష్ రావు బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరి త్వరలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిమాణాలు జరుగుతాయని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఆరా

### వార్ రూమ్‌ను సందర్శించిన భట్టి

**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**




ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్' ను మంగళవారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపుదిద్దుకునే ఈ కీలక కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పన పురోగతితో పాటు ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై భట్టి విక్రమార్క వివరంగా చర్చించారు.

సమ్మిట్ విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటైన పలు కమిటీల పనితీరు, బాధ్యతలు, ఇప్పటి వరకు పూర్తయిన వర్క్ ఎ÷-లోపై అధికారులతో సమీక్షించారు. ఇన్విటేషన్, హాస్పిటాలిటీ, వేదిక, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్, ప్రోగ్రామ్ నిర్వహణ, కల్చరల్ ఈవెంట్స్, కమ్యూనికేషన్, డిజిటల్ మీడియా కమ్యూనికేషన్ వంటి కీలక విభాగాల కమిటీ అధ్యక్షులు, టీమ్ సభ్యులతో ప్రత్యేక భేటీలు నిర్వహించిన డిప్యూటీ సీఎం, ప్రతి విభాగంలో జరుగుతున్న పనిని విడివిడిగా సమీక్షించారు. సమీక్ష తర్వాత వార్ రూమ్‌లో పనిచేస్తున్న ప్రతి బృంద సభ్యుల వద్దకు స్వయంగా వెళ్లి, జరుగుతున్న పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతి ఏర్పాట్లు వంటి విషయాలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం, నాణ్యత, స్పష్టతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి గత కొన్ని రోజులుగా వరుసగా వార్ రూమ్‌కు వచ్చి, విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై విచారణలు, సమీక్షలు నిర్వహిస్తున్నారు. రేపటి నుంచే రాష్ట్ర మంత్రులూ వార్ రూమ్‌ను సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# శబరిమలకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

శబరిమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్. ఇప్పటికే 60 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు.. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తాజాగా మరో 10 ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించారు. ఈ ప్రత్యేక రైలు సర్వీసులు తెలుగు రాష్టాల్లోని పలు ప్రాంతాల మీదుగా శబరిమలకు నడపనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 13 నుంచి 31 మధ్య వివిధ తేదీల్లో ఈ రైలు సర్వీసులందించనున్నాయి. ఈ రైళ్లు ఏయే తేదీల్లో ఎక్కడి నుంచి రాకపోకలు సాగిస్తాయనే వివరాలను వెల్లడించింది. దక్షిణ మధ్య రైల్వే నుంచి నడవనున్న సిర్పూర్ కాగజ్ నగర్ -కొల్లం జంక్షన్ (రైలు నం. 07117), చర్లపల్లి -కొల్లం జంక్షన్ (07119), చర్లపల్లి -కొల్లం జంక్షన్ (07121), హుజుర్ సాహిబ్ నాందేడ్ - కొల్లం (07123) రైళ్లకు బుధవారం (డిసెంబర్ 3) నుంచే టికెట్ల బుకింగ్ ప్రారంభం కానుంది. ఈ నాలుగు రైళ్లకు ఉదయం 8గంటల నుంచి టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# మున్సిపాలిటీల విలీనం ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

జీహెచ్ఎంసీ విస్తరణకు కీలకమైన 'మున్సిపాలిటీల విలీన ఆర్డినెన్స్'పై గవర్నర్ ఆమోదం తెలిపారు. ఫైల్ ప్రభుత్వానికి చేరడంతో, తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే గెజిట్ విడుదల చేయనుంది. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించే తీర్మానం చేసింది. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాకు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట ఉన్న 27 పురపాలక సంస్థలను జీహెచ్ఎంసీ పరిధిలో చేర్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ విలీనానికి అనుగుణంగా జీహెచ్ఎంసీ చట్టం, తెలంగాణ మున్సిపాలిటీల చట్టాలలో సవరణలు చేయాలని కూడా నిర్ణయించింది.

# కొత్త అకౌంట్ ద్వారానే ఎన్నికల ఖర్చులు

### ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ బాషా

**వికారాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు జరపాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాషా సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ రిధి మేరకు మాత్రమే ఖర్చు పెట్టాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. నిర్ణీత గడువు లోపల నామినేషన్లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులను సూచించారు. వికారాబాద్, నవాబ్ పేట్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను షేక్ యాస్మిన్ బాషా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన వారు హెల్ప్ డెస్క్‌ని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు.

# పవన్ కళ్యాణ్ నరదిష్టి వ్యాఖ్యలు దుర్మార్గం

### పదిరోజులైనా మన మంత్రులకు సోయిలేదు

### మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరని విమర్శించారు. కొందరు వాటర్‌లో నీళ్లు కలుపుకుని స్పృహ కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో బిజీగా ఉన్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై పది రోజులకు స్పందించడం హాస్యాస్పదమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక ప్రాంతం, ఒక మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తామెప్పుడూ ప్రాంతాలను దూషించలేదని తెలిపారు. అన్నదమ్ములుగా విడిపోయి వేర్వేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ నీడలో హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నామని ఏపీ ప్రజలే చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవుపలికారు. పవన్ కళ్యాణ్ సినిమాలను ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డిని ఉద్దేశించి జగదీశ్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి అభిమానం వేరు.. రాజకీయం వేరు అని చెప్పారు. తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలనైనా ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ మంత్రులు స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుందని విమర్శించారు.

కండ్ల ముందు కృష్ణా నీళ్లు తీసుకెళ్తుంటే అప్పుడూ అలసత్వమే అని మండిపడ్డారు. నీళ్లు, కమిషన్లపై పెట్టిన దృష్టి అభివృద్ధిపై పెడితే మంచిదని సూచించారు. తాజాగా బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా పవన్ కళ్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడుతూ.. పవన్ రాజకీయ ప్రయాణాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఒంటరిగా గెలవలేని వ్యక్తి పవన్ కళ్యాణ్. సొంతగా ఎన్నికల్లో గెలవలేక, కమ్మ, కాపు సామాజిక వర్గాలను ఏకం చేసి సినిమాలో లాగా సమయానికి చంద్రబాబు వచ్చి కాపాడితే గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యావు. అసలు తెలంగాణ మీద నీకెందుకు అంత ఏడుపు? తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నావా? అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా పవన్ వ్యాఖ్యలు

ఉన్నాయని, వాటిని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ వివాదంపై పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్ మక్తల్ సభ అట్టర్ ఫ్లాప్

### లిఫ్ట్కు రెండుసార్లు శంకుస్థాపన చేస్తారా

### మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 2(రేవంత్ మక్తల్ సభ అట్టర్ ఫ్లాప్):**

సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాల మొదటి సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్, నారాయణ్ పేట లిఫ్ట్‌కు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శంకుస్థాపన చేశారు. మక్తల్‌లో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మరోసారి సీఎం శంకుస్థాపన చేశారన్నారు. ఒకే ప్రాజెక్టుకు సీఎం రెండు సార్లు శంకు స్థాపన చేస్తారా ? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు చేయలేదు కనుకే సీఎం సభకు జనాలు రాలేదన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని సీఎం పూర్తి చేయడం లేదు. కమిషన్ల కోసమే కొడంగల్ లిఫ్ట్ పథకాన్ని ముందుకు తెచ్చారు.. సీఎం, ఆయన సోదరులు కమిషన్ల కక్కుర్తిలో మునిగిపోయారు. కేసీఆర్ ఫార్మా సిటీకి సేకరించిన 14 వేల ఎకరాలను వాడుకుని ఫ్యూచర్ సిటీ అని మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి మాట తప్పారు. ఫ్యూచర్ సిటీని నార్త్ ఇండియా సినీ యాక్టర్లకు అప్పజెబుతున్నారు. రామోజీ ఫిలిం సిటీ ఉండగా ఇంకా వేరే ఫిలిం సిటీలు ఎందుకు? అని ప్రశ్నించారు. కేసీఆర్ కృషి వల్లే కోకాపేటలో ఎకరాకు రూ.150 కోట్ల ధర పలుకుతోంది. కేసీఆర్ వేసిన వెంచర్లలో ఎ÷-లాట్లు అమ్ముకుని రేవంత్ బతుకుతున్నాడు. రేవంత్‌కు దమ్ముంటే ఫ్యూచర్ సిటీలో వెంచర్ వేసి కోకాపేట రేటు తెప్పించగలరా ? ని పట్నం నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# అయ్యా నా భార్యను గెలపించండి

### ఓ వ్యక్తి కన్నీటితో భార్య కోసం ప్రచారం

**సిద్దిపేట,డిసెంబర్ 2(నేటి ఫోకస్ న్యూస్):**

ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగైనా తన భార్యను సర్పంచ్‌గా గెలిపించాలని ఓ వ్యక్తి ఇల్లిల్లు తిరుగతూ ప్రచారం చేపట్టాడు. ఎలాగైనా గెలిపిస్తే గ్రామానికి సేవ చేస్తానంటూ ఆ వ్యక్తి కంటతడి పెట్టుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో జరిగింది. నాగుల ప్రశాంత్ అనే వ్యక్తి గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. రెండో విడత నామినేషన్లకు మంగళవారం చివరి రోజు కావడంతో భార్యతో నామినేషన్ వేయించాడు.

గత ఎన్నికల్లో తాను ఓడిపోయాయని.. ఈసారి తన భార్య నాగుల స్రవంతిని గెలిపించాలని వేడుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. ఈసారి తనను సర్పంచ్‌గా గెలిపించాలని స్రవంతి ఓటర్లను కోరారు. మహిళకు రిజర్వ్ కావడంతో అతను తన భార్యను బరిలోకి దింపాడు. గతంలోనే తాను ఉన్నదంతా ఖర్చు పెట్టానని అన్నాడు. అందువల్ల ఈసారి గెలిపించాలని వేడుకున్నాడు.

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సినిమా
www.netifocusnews.com
బుధవారం
03, డిసెంబర్
2025
Follow: netifocusnewsdaily



# స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?

ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తిక రమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించి నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.






# ఓటిటి వేదికగా శివ విడుదల చేస్తాం: నాగ్

ఒకప్పటి కల్ట్ క్లాసిక్ 'శివ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి సందడి చేసిన క్రమంలో.. ఇప్పుడీ చిత్రాన్ని ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగార్జున చెప్పారు. తాజాగా గోవా వేదికగా జరిగిన ఇఫి వేడుకలో ఆయన పాల్గొన్నారు. 'శివ' గురించి, ఏయన్నార్ చిత్రాల గురించి మాట్లాడారు. శివ' రీరిలీజ్ వెర్షన్ ఓటీటీలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి . ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం. ఎంతో కష్టపడి దీన్ని 4కే వెర్షన్‌లోకి మార్చాం. అందరూ చూసి ఎంజాయ్ చేయాలనే తపనతోనే ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు గొప్ప టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సినిమాలను 4కే లోకి



ఎలా మార్చాలో అర్థమైంది. ఏఐ వచ్చిన తర్వాత ప్రతి పని సులభమైంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో మంచి సాంకేతికత అందుబాటులో ఉందని చెప్పారు.

ఏయన్నార్ అలనాటి అనేక అపూర్వ సినిమాలను 4కే వెర్షన్‌లోకి మార్చాలంటే నెగెటివ్స్ లేవని చెప్పారు. అధునాతన సాంకేతిక హంగులతో ఏయన్నార్ పాత చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఉన్నా.. రైట్స్, నెగెటివ్స్ లేకపోవడంతో సాధ్యం కావట్లేదని నాగార్జున తెలిపారు. తన 100వ చిత్రం నుంచి కూడా త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయని తెలిపారు. అలాగే అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

## ప్రభాస్ లుక్ కనిపించకుండా వంగా జాగ్రత్తలు

ఆరు నెలలపాటు పబ్లిక్ ఈవెంట్‌లకు దూరంగా రెబల్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రీ కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.



# బాలకృష్ణ మాత్రమే ఆ పాత్ర చేయగలడు

'అఖండ 2' కథ చెప్పినప్పుడు తనకు గూస్‌బంప్స్ వచ్చాయని నటుడు మురళీ మోహన్ అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో బాలకృష్ణ కాకుండా మరొకరు చేయలేరు అనిపించిందన్నారు. బాలకృష్ణ మాత్రమే ఈ పాత్ర చేయగలడని నిరూపించారని అన్నారు. పాత్ర అంత పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. బాలకృష్ణతో 'అఖండ 2' చేస్తే అందరికీ పరమేశ్వరుడే కనిపించాలన్న లక్ష్యంతో బరిలోకి దిగినట్లు దర్శకుడు బోయపాటి శ్రీను అన్నారు. ఆయన దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ముస్తాబైన చిత్రం 'అఖండ 2' హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఆ భగవంతుడే తనతో ఈ చిత్రం చేయించుకున్నాడని బోయపాటి అన్నారు.

